# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 29, మే 2023 — 8 పేజీలు


## శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

2లో..



### జూన్ 4న సీఎం కేసీఆర్ పర్యటనకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

2 లో..

- లక్ష మందితో సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ
- సీఎం కేసీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- ఎల్లపల్లి శివారు క్రషర్ రోడ్‌లో అవనువైన స్థలంలో బహిరంగ సభ నిర్వహణ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** సమీకృత కలెక్టరేట్, బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు జిల్లాకు వస్తున్న సీఎం కేసీఆర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కలెక్టర్ వరుణ్‌రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి నూతన సమీకృత కలెక్టరేట్ సముదాయం, కొత్తగా నిర్మించిన బీఆర్ఎస్ కారల్యాలయాన్ని బహిరంగ సభ నిర్వహించే స్థలాన్ని హెలీప్యాడ్‌ను పరిశీలించారు.

# సర్పంచ్‌ల.. హర్షం



2లో...

### బిల్లులు రాక అవస్థలు పడ్డ సర్పంచ్‌లు

### పెండింగ్ నిధుల విడుదలకు ప్రభుత్వం నిర్ణయం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీలకు వివిధ పనులకు సంబంధించి రూ. 1190 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు అధికారులతో జరిగిన భేటీలో మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు నిధుల విడుదల విషయమై చర్చించారు. పెండింగ్ పనుల నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో సర్పంచ్‌లు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా తీసుకున్న నిర్ణయం తమలో ఉత్సాహాన్ని నింపిందని పలువురు సర్పంచ్‌లు అభిప్రాయపడుతున్నారు. తమకు కూడా ఆర్థిక భారం తగ్గుతుందంటున్నారు. రాష్ట్రంలో 12769 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్‌లో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే పెండింగ్ బిల్లుల పరిస్థితి ఏమిటని సర్పంచ్‌లు ఆలోచనలో పడ్డారు.



### జిల్లాలో పర్యాటక ప్రాంతాల

# అభివృద్ధికి చర్యలు

2లో...

టీ.ఎస్.టి.డి.సి చైర్మన్ గెల్లు శ్రీనివాసయాదవ్



**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలోని పర్యాటన ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస యాదవ్ అన్నారు.

### 2వ ఓటరు జాబితా సవరణ

# పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలో 2వ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.

2 లో..



# 2వ ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం. డిఆర్ఓ రాజేశ్వర్‌తో కలిసి తహసీల్దార్లు. నాయబ్ తహసీల్దార్లు, సూపర్‌వైర్లు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాలుగా నిండిన ప్రతీ ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వమించి అర్హులైన వారి నుండి దరఖాస్తులు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన వారిని నుండి దరఖాస్తులు స్వీకరించాలని, బూత్‌స్థాయి అధికారులను పోలింగ్ కేంద్రాల వద్ద నుండి దరఖాస్తులు తీసుకునే విధంగా తహసీల్దార్లు పర్యవేక్షించాలని తెలిపారు. మరణించిన ఓటర్లు, గ్రామం వదిలి వెళ్లిపోయిన వారు, ఒకే ఓటరు రెండుసార్లు వచ్చి న వారి పేర్లను గుర్తించి నిబంధనల మేరకు నోటీసులు జారీ చేసి వివరాలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన నాణ్యత ఓటరు జాబితా తయారు చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు , ఉప తహసీల్దార్లు, సూపర్‌వైజర్లు, ఎన్నికల డిటి, కలెక్టర్ పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**



**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవతరణ శతాబ్ధి ఉత్సవాల విజయవంతానికి అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. జూన్ 2 నుంచి 22వ తేది వరకు ప్రభుత్వం పండుగ వాతావరణంలో నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం సాయంత్రం జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించాల్సి న కార్యక్రమాలు, చేపట్టాల్సి న చర్యల గురించి జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఆయాశాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు , వివిధ వర్గాల ప్రజలకు చేకూర్చిన లబ్ధి, సాధించిన ప్రగతి ప్రతిభింభించేలా ప్రగతి నివేదికలు తయారుచేయాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు అపశ్రుతులు తావులేకుండా అట్టహాసపు ఏర్పాట్ల నడుమ జిల్లా వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. ప్రజాప్రతినిధులను ఆహ్వానిస్తూ , అన్నివర్గాల ప్రజలు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. ఉత్సవాల్లో భాగంగా జూన్ 2వ తేదిన పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలు, 3న అన్ని రైతు వేదికల్లో రైతు దినోత్సవం జరపాలని, ప్రతీచోట కనీసం వేయి మంది రైతులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందస్తు పంట వేయాల్సి న ఆవశ్యకత, ఆయిల్‌పామ్ సాగుతో సమకూరే లాభాల గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయశాఖతో పాటు అనుబంధ శాఖల అధికారులు పాల్గొని రైతు దినోత్సవం విజయవంతానికి కృషిచేయాలన్నారు. 4న పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సురక్షా దివస్, 5న విద్యుత్ విజయోత్సవం, 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7న సాగునీటి దినోత్సవం, 8న ఊరేరా చెరువుల పండుగ కార్యక్రమాలను నిర్వహించాలని వివరించారు. చెరువుల వద్ద ఉత్సవాలు జరిగే సమయంలో ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 9న తెలంగాణ సంక్షేమ సంబరాలను 10న తెలంగాణ సుపరిపరాలన దినోత్సవాన్ని, 11న సాహిత్య దినోత్సవం, 12న తెలంగాణ రన్, 13న మహిళా సంక్షేమ దినోత్సవం, 14న తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం, 15న పల్లె ప్రగతి దినోత్సవం, 16న పట్టణ ప్రగతి దినోత్సవం, 17న తెలంగాణ దినోత్సవం, 18న తెలంగాన మంచినీళ్ల పండుగ, 19న తెలంగాణ హరిత దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతీ గ్రామ పంచాయతీ ప్రతీ మున్సి పల్, వార్డులో పెద్ద ఎత్తున మొక్కలునాటాలని 20న తెలంగాణ విద్యా దినోత్సవంలో భాగంగా అన్ని కళాశాలల్లో, పాఠశాలల్లో జెండాను ఎగురవేయాలని, విద్యాలయాలను అందంగా ముస్తాబు చేయాలని విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ, వ్యాసరచన, వకృత్వ పోటీలు, చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించాలన్నారు. మన ఊరు మన బడి పనులు పూర్తయిన చోట పాఠశాలలను ప్రారంభోత్సవాలను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 21న తెలంగాణ ఆద్యాతఇ్మక దఇనోత్సవం సందర్భంగా ఆలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాలను అలంకరింపచేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగేలా చూడాలన్నారు. 22న అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మూడు వారాల పాటు కొనసాగే దశాబ్ది ఉత్సవాల్లో అన్నిశాఖలు సహకారంతో దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. జూన్ 4వ తేదిన నూతన సమీకృత కలెక్టరేట్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నారని, అందుకు సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని, కొత్త కలెక్టరేట్ ప్రారంభోత్సవం ముందురోజే డెకరేషన్, లైటింగ్స్, అమర్చాలని, ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి ఏరియాలో పేయింటింగ్ వేయాలని ముఖ్యమంత్రి వచ్చే రూట్లలో పరిశుభ్రత పాటించాలని అన్నారు. భారీ బందోబస్తు బారీకేడింగ్, పోలీసుశాఖ ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. మంచిర్యాల ఎక్స్ రోడ్ నుంచి కొండాపూర్ ఎక్స్‌రోడ్ వరకు ఎవన్యూ ప్లాంటేషన్ ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో లోకేష్, ఆర్డీవో స్రవంతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల హర్షం

(మొదటి పేజీ తరువాయి..)

భారత రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించారు. గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచ్. రిజర్వేషన్స్ పుణ్యమా అవకాశం వచ్చిందని ఎన్నికల్లో పోటీ చేశారు. సర్పంచ్‌గా గెలిచి ప్రజాసేవ చేయాలని అనుకున్నారు. దేశాభివృద్ధికి పల్లె సీమలే పట్టుగొమ్మలు. పల్లె సీమలను అభివృద్ధి బాటలో నిలిపి అందరి ఆదరాభిమానాలను ప్రశంసలను పొందాలనుకున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేసే అధికారం అందరికీ రాదు. ఈ నేపథ్యంలో ప్రజా సేవ చేయడంలో ఉన్న ఆనందం అంతా ఇంతా కాదు. ప్రజలు ఎన్నో ఆశలతో నమ్మకం, విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపిస్తే వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదనే ఉద్దేశ్యంతో నిధులు వచ్చినా రాకపోయినా గ్రామాల్లో పనులు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా నిర్ణయించిన గడువులోగా పూర్తి చేసేందుకు శత విధాలా ప్రయత్నిస్తున్నారు. అధికారుల నుండి మాట రాకుండా ప్రజల విశ్వాసం కోల్పోకుండా ముందుగా పెట్టుబడి పెట్టి అయినా పనులు చేపట్టారు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు. 2019, ఫిబ్రవరిలో గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగాయి. సర్పంచ్‌లుగా గెలుపొందిన తరువాత రెండు సంవత్సరాల పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టారు. ఆ తరువాత బిల్లులు రాక నానా అవస్థలు పడ్డారు. ప్రభుత్వం కూడా గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టి నిధులు విడుదల చేసింది. స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ షెడ్లు, పాఠశాలల భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను పూరి_్తగావించేందుకు సర్పంచ్‌లు ఎంతగానో కృషి చేశారు. అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేపట్టిన పరిస్థితులు కూడా ఉన్నాయి. గత సంవత్సరన్నర కాలంగా బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరగడం, చేసిన పనులకు బిల్లులు రాకపోవడం, ట్రెజరీల్లో ఫ్రీజింగ్‌లు పెట్టడం తదితర సమస్యలు సర్పంచ్‌లను వెంటాడాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయకపోతే అధికారులు నోటీసులు ఇవ్వడం, పనులు పూర్తి చేస్తే బిల్లులు రాకపోవడం లాంటి పరిస్థితులు సర్పంచ్‌లను కుంగదీశాయి. గ్రామాల్లో వీధిలైట్లు కూడా వేయలేని పరిస్థితి. జనాభాకనుగుణంగా మల్టీపర్పస్ వర్కర్లు లేక గ్రామాల్లో పారిశుద్య ఇతర పనులు నత్తనడకన సాగడం తదితర ఇబ్బందులు సర్పంచ్‌లను అయోమయానికి గురి చేశాయి. ఈ నేపథ్యంలో గ్రామపంచాయితీలకు వివిధ పనులకు సంబంధించి రూ. 1190 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు అధికారులతో జరిగిన భేటీలో మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావులు నిధుల విడుదల విషయమై చర్చించారు. పెండింగ్ పనుల నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో సర్పంచ్‌లు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా తీసుకున్న నిర్ణయం తమలో ఉత్సాహాన్ని నింపిందని పలువురు సర్పంచ్‌లు అభిప్రాయపడుతున్నారు. తమకు కూడా ఆర్థిక భారం తగ్గుతుందంటున్నారు. రాష్ట్రంలో 12769 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్‌లో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే పెండింగ్ బిల్లుల పరిస్థితి ఏమిటని సర్పంచ్‌లు ఆలోచనలో పడ్డారు. ఈ క్రమంలో పెండింగ్ పనులకు సంబంధించి ప్రభుత్వం రూ.1190 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. లాభాలు రాకపోయినా చేసిన పనులకు బిల్లులు వస్తే చాలు అనే అభిప్రాయంతో సర్పంచ్‌లు ఉన్నారు. పెండింగ్ నిధులు విడుదల చేసినప్పటికీ తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపుకు సరిపోతాయంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ నిర్ణయం సర్పంచ్‌లను పెద్ద అఘాధం నుండి బయట పడవేసినంత పని అయిందని చెప్పక తప్పదు. వెంటనే బిల్లులను ట్రెజరరీల ద్వారా పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు.

# జూన్ 4న సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలో లక్షమందితో నిర్వహించే భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారని అన్నారు. సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో ఎల్లపల్లి గ్రామ శివారులోని క్రషర్ రోడ్‌లో అనువైన స్థలంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని గత 9 సంవత్సరాలుగా ప్రజలకు అందిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి సీఎం కేసీఆర్ ప్రసంగిస్తారని మంత్రి తెలిపారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు సీఎం కేసీఆర్ నూతన జిల్లాలు ఏర్పాటు చేసి ప్రతీ జిల్లా కేంద్రంలో సమీకృత కలెక్టరేట్ సముదాయం భవనాలను నిర్మించారని చెప్పారు. సీఎం కేసీఆర్ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. జూన్ 2 వరకు అన్ని పనులు పూర్తి చేయాలని, సభకు వచ్చే ప్రజలు ప్రజాప్రతినిధుల కోసం అవసరమైన మేర పార్కింగ్ ఏర్పాటు, ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.



# జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

మొదటి పేజీ తరువాయి...

ఆదివారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)డి. మధుసూదన్ నాయక్‌తో కలిసి అధికారులతో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నడిబొడ్డున హరిత గెస్ట్ హౌస్ కొరకు 2ఎకరాల నుండి 5ఎకరాల వరకు స్థలం కేటాయిస్తే పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతంలో గల చిన్నయ్య గుట్ట, పెద్దయ్య గుట్ట పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు హాజీపూర్ మండలం ముల్కల్ల వద్ద గోదావరి నదిలో బోటిగ్, మందమర్రి మండలం బొక్కలగుట్ట వద్ద గల గాంధారి ఖిల్లా, గాంధరి వనం అభివృద్ధి, మంచిర్యాల పట్టణంలో రాముని చెరువులో బోటింగ్, చెన్నూర్ నియోజకవర్గంలోని కిష్టంపేట వద్ద బోటింగ్ అంశాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు సలహాలు చేయడంతో పాటు జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న హరిత గెస్ట్ హౌస్‌ను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హరిత గెస్ట్‌హౌస్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలదేవి, జిల్లా క్రీడా, యువజన సర్వీసుల శాఖ, పర్యాటక అధికారి శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతిక నైపుణ్యం దిశగా పోలీసుశాఖ కృషి హర్షణీయం

**- రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*





నిర్మల్ గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్‌ను రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్‌లు రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. కేసుల ఛేదనలో నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయని పోలీసులు ప్రజల మధ్య సత్సంబంధాలను పెంపొందించి పోలీసుశాఖ ప్రతిష్టను పెంచేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ దోహదపడుతుందని మంత్రి తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యంతో పోలీసుశాఖ పనిచేయడం హర్షణీయమని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిర్మల్ పట్టణంలో 100 సీసీ కెమెరాలు ఏర్పాటుచేయడం జరిగిందని, మరింత పటిష్టంగా నిఘా వ్యవస్థ ఏర్పాటుచేయబడుతుందని పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థ పనితీరులో మరింత పారదర్శకత జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో చోరీలు జరుగకుండా నిత్యం గాలింపు చర్యలు చేపడుతున్నారని ప్రజలు కూడా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులు అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని సమాచారం అందించాలని సూచించారు. కాలనీల్లో, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవడంతో ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మంత్రి, జిల్లా కలెక్టర్ , ఎస్పీలు ట్రాఫిక్ నియమ నిబంధనల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి, ఎస్బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, రామకిషన్‌రెడ్డి, టౌన్ సిఐ మల్లేష్, రూరల్ సీఐ శ్రీనివాస్, ఆర్ఐ రమేష్, ఎంటిఓ వినోద్, రూరల్, పట్టణ ఎస్సై , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

*దంతాలపల్లి, మే28, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని గాలికొదిలేశారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాముగౌడ్ విమర్శించారు. ఆదివారం మండలపార్టీ అధ్యక్షుడు సందెల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభ సమయంలో కూడా రైతులు పండించిన ధన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంలో బస్తాకు 10కేజీల చొప్పున తరుగు తీస్తూ సంబంధిత అధికారులు, మిల్లర్లు వాటాలుగా పంచుకుంటున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇదంతా రైతులు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడ పూర్ణచందర్‌రెడ్డి, దాసరి మురళి, సాయికుమార్, ఉమేష్‌యాదవ్, రాణిరెడ్డి, వెంకన్న, శోభన్, బిక్షపతి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్లీనరి సమావేశాలను విజయవంతం చేయాలి: ఎంసిపిఐ(యూ)

*మిర్యాలగూడ రూరల్, మే 28 ప్రభాతవార్త*



జూన్ 4,5,6 తేదీల్లో పోరాటాల పురిటిగడ్డ.. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నిర్వహించ తల పెట్టిన ఎంసిపిఐయూ తెలంగాణ రాష్ట్ర ప్లీనరి సమావేశాలను విజయవంతం చేయాలని ఆదివారం మిర్యాలగూడల మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యూ)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి సైదమ్మ, ఎంసిపిఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి గోపి, ఎంసిపిఐ(యూ) పోతుగంటి కాశి, రామాంజి జ్యోతిలు మాట్లాడుతూ గల్లీ నుండి ఢిల్లీ వరకు దోపిడి అవినీతి ప్రజావ్యతిరేక శక్తులను గడగడలాడించిన విప్లవ పోరాట పురిటిగడ్డ నర్సంపేటలో ఎంసిపిఐ(యూ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లాలునాయక్, అమని, సుకన్య, మౌనిక, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సయ్య మృతి పట్ల సంతాపం

*నాగారం 28 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన పత్తెపురం నర్సయ్య(60) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతం మృతుని కుటుంబాన్ని సందర్శించి భౌతికగాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో వీరసావర్కర్ జయంతి వేడుకలు

*భువనగిరి, ప్రభాతవార్త :*



బిజేపీ ఆధ్వర్యంలో ఆదివారం వీరసవర్కర్ చౌరస్తాలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. హిందూ మహాసభలో సభ్యుడు, భారతదేశం యొక్క అంశంగా సామూహిక హిందూ గుర్తింపును సృష్టించడానికి చంద్రనాథ్ భుస్ (హిందూత్వం) అనే పదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారు. సావర్కర్ నాస్తికుడు, కానీ హిందూ తత్వశాస్త్రాన్ని ఆచరణాత్మకంగా ఆదరించేవాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నార్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షులు చందా మహేందర్‌గుప్తా, కౌన్సిలర్ రత్నాపురం బలరాం, బుర్ర రాకేష్, సీనియర్ నాయకులు సుర్వీ శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నాపురం శ్రీశైలం చిట్టిప్రోలు శ్రీధర్, సీనియర్ నాయకులు సాల్వేరు శ్రీనివాస్, ఎద్దుగాని సంతోష్, ఓబీసీ మోర్చా పట్టణ కోశాధికారి జాంగిర్, పత్తి వినోద్, కుంచెం విజయ్ పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## లింగాపూర్‌లో ముగిసిన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం

**- అమ్మవారికి బోనం సమర్పించిన జడ్పిటిసి కందుల సంధ్యారాణి**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గత వారం రోజులుగా అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న భూలక్ష్మి శ్రీ లక్ష్మి సహిత బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలు గ్రామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. చివరి రోజు ఆదివారం పోచమ్మ కొలుపు సందర్భంగా గ్రామ ప్రజలంతా పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకురాలు, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి గ్రామ మహిళా మణులతో బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల్ల మధ్య ముందుకు సాగి అమ్మవారికి బోనం సమర్పించారు. గ్రామ ప్రజలంతా చల్లగా, పాడి పంటలతో ఆరోగ్యంగా ఉండాదలని, ఆ అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా ఆమె అమ్మవారిని వేడుకున్నారు. వారం రోజుల పాటు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినందుకు గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులను సంధ్యారాణి అభినందించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సహకరించి కందుల సంధ్యారాణి పోచం దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని రామగుండం కార్పొరేషన్ కార్యాలయం వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం వినతి సమర్పించారు. పార్లమెంట్ నూతన భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని, గిరిజన మహిళా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని, పార్లమెంట్‌లో రాజదండాని ప్రతిష్టించరాదని ఈ సందర్భంగా గొర్రె రమేష్ మాట్లాడుతూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అల్లెపు తిరుపతి, కన్నం భాను చందర్, కొయ్యడ శివరాం, జక్కం కవిత, పొన్నం రజిత, నూనె కనకలక్ష్మి, మాటేటి లక్ష్మి, పెల్లి కుమారి, ఆరుమల్ల సుగుణ రాజేశ్వరీ, మల్లమ్మ, అరుకటి పద్మ, రాగల సునీత, కాదాసి సాయి తేజ, హనుమంతు, చెరుకు పైడి, మోతే లక్ష్మి, కొమురరయ్య, కొండ సంపత్, హేమంత్, రాజ్‌కుమార్, జి.అఖిల్ వర్మ తదితరులున్నారు.

## బదిలీపై వెళ్తున్న హెచ్ఓడికి ఘన సన్మానం

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 1 ప్రాజెక్టులో గల ఇఅండ్ఎం సెక్షన్‌లో హెచ్ఓడిగా విధులు నిర్వహిస్తున్న మాధవ నాయక్ మణుగూర్ ఏరియాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆర్జీ 2 ఏరియా ఎసీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆఫీస్‌లో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు ఇరుగురాల శ్రీనివాస్, క ఓశాధికారి ఈదునూరి మహేందర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రంగంపేట గ్రామంలో ప్రజాగర్జన భారీ బహిరంగ సభ పోస్టర్ల విడుదల

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



బెల్లంపల్లి మండలంలోని రంగపేట గ్రామంలో కొత్తగూడెంలో జూన్ 4న జరిగే ప్రజా గర్జన పోస్టర్లను బెల్లంపల్లి సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. మండల పార్టీ కార్యదర్శి మాట్లాడుతూ ఈనాడు దేశాన్ని పరిపాలిస్తున్న రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాతీయ పార్టీ పిలుపుమేరకు గత నెల రోజులుగా ఇంటింటికి సిపిఐ అన్ని జిల్లాలో ముగింపు చేసుకొని చివరిగా కొత్తగూడెంలో ప్రజాగర్జన భారీ బహజరంగ సభను విజయవంతం చేయాలని మండలంలోని పార్టీ నాయకులను అన్ని రకాల ప్రజలను కోరుకుంటున్నాను అన్నారు. ఈ ప్రజాగర్జన ప్రోగ్రాంకు జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ నాయకులు కె.నారాయణ, కామ్రేడ్ అజీజ్ పాషా, రాష్ట్ర సిపిఐ రథసారథి అయిన కామ్రేడ్ కూనమనేని సాంబశివరావు, జాతీయ నాయకులు చాడా వెంకటరెడ్డి, పల్లా వెంకటరెడ్డి తదితరులు పాల్గొంటారు. కావున అన్ని వర్గాల ప్రజలు పార్టీ శ్రేయోభిలాషులు ఈ ప్రజా గర్జనకు పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున తరలి వచ్చి మహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ సహాయ కార్యదర్శి గోమాస గంగారం, పార్టీ ముఖ్య నాయకులు పి.సహదేవరావు, దుగుట తిరుపతి, జూపాక తిరుమల్, రాజానాల ప్రసాద్, జూపాక సరోజ, జూపాక మానస, దుగ్గిల నర్సమ్మ, దాగం లక్ష్మి, కోడి మహేష్, నాగుల ఆనంద్, కోడి సరోజ, బెల్లంపల్లి సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి కాంటా చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



బెల్లంపల్లి మండలంలోని రంగపేట గ్రామంలో కొత్తగూడెంలో జూన్ 4న జరిగే ప్రజా గర్జన పోస్టర్లను బెల్లంపల్లి సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. మండల పార్టీ కార్యదర్శి మాట్లాడుతూ ఈనాడు దేశాన్ని పరిపాలిస్తున్న రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాతీయ పార్టీ పిలుపుమేరకు గత నెల రోజులుగా ఇంటింటికి సిపిఐ అన్ని జిల్లాలో ముగింపు చేసుకొని చివరిగా కొత్తగూడెంలో ప్రజాగర్జన భారీ బహజరంగ సభను విజయవంతం చేయాలని మండలంలోని పార్టీ నాయకులను అన్ని రకాల ప్రజలను కోరుకుంటున్నాను అన్నారు. ఈ ప్రజాగర్జన ప్రోగ్రాంకు జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ నాయకులు కె.నారాయణ, కామ్రేడ్ అజీజ్ పాషా, రాష్ట్ర సిపిఐ రథసారథి అయిన కామ్రేడ్ కూనమనేని సాంబశివరావు, జాతీయ నాయకులు చాడా వెంకటరెడ్డి, పల్లా వెంకటరెడ్డి తదితరులు పాల్గొంటారు. కావున అన్ని వర్గాల ప్రజలు పార్టీ శ్రేయోభిలాషులు ఈ ప్రజా గర్జనకు పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున తరలి వచ్చి మహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ సహాయ కార్యదర్శి గోమాస గంగారం, పార్టీ ముఖ్య నాయకులు పి.సహదేవరావు, దుగుట తిరుపతి, జూపాక తిరుమల్, రాజానాల ప్రసాద్, జూపాక సరోజ, జూపాక మానస, దుగ్గిల నర్సమ్మ, దాగం లక్ష్మి, కోడి మహేష్, నాగుల ఆనంద్, కోడి సరోజ, బెల్లంపల్లి సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కలియుగ హరిహర క్షేత్రం నేడు ప్రారంభోత్సవం

**చింతపల్లి,28మే,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలం నాగార్జున సాగర్-హైద్రాబాద్ హైవే వింజమూరు వద్ద శ్రీ కలియుగ హరిహర క్షేత్రం ఆలయాన్ని ఆలయ వ్యవస్థాపకులు కావేటి ఫకిరా యాదమ్మ ఆధ్వర్యంలోమహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నేటి(సోమవారం)నుండి ఈ నెల 31బుధవారం వరకు మూడురోజులు నిర్వహిస్తున్నట్లు వారి కుమారులు,కుమార్తెలు కావేటి శ్రీనివాసరావు, వంశికృష్ణ, స్వర్ణలత, సరితలు తెలిపారు. ఈ కార్యక్రమాలు చిన్న జీయర్ స్వామి దివ్య మంగళాశాసనాలతో, త్రిదండి అష్టక్షరి సంపత్ కుమార రామనుజ జీయర్ స్వామి చేతులమీదుగా ప్రతిష్ట మహోత్సవం,యజ్ఞఅధ్వర్యులు శ్రీ హనుమాన్‌దీక్షితులు, కళ్యాణ దేవస్థాన వెంకటేశ్వరస్వామి స్వామి దేవస్థాన వ్యవస్థాపకులు, జ్యోతిష్య పండితులచే ఇతర పూజా క్యాక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు

**మిర్యాలగూడ క్రైం, మే 28 ప్రభాతవార్త**

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, కళా ప్రపూర్ణ డాక్టర్ నందమూరి తారక రామారావు శతజయంతి కార్యక్రమంలో మాజీ జడ్‌పి చైర్మన్ సిడి రవికుమార్, టిడిపి రాష్ట్రకార్యదర్శి సత్యం, జిల్లా కార్యదర్శి జడ రాములుయాదవ్, మైనార్టీసెల్ అధ్యక్షుడు జానిమియా, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు ముక్కెర అంజిబాబుయాదవ్, తెలుగు రైతు రాష్ట్ర నాయకులు బొంగరాల మట్టయ్య, సైదానాయక్, మదర్ తదితరులు పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ ఎదుట ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి మిర్యాలగూడ మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), బిఆర్ఎస్ జిల్లా నాయకులు పూనాటి లక్ష్మినారాయణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రామావతారంతో పాటు తిరందాసు విష్ణు, రాములుగౌడ్, సుదర్శన్, రామలింగయ్యయాదవ్, జాని, చలపతిరావు, వెంకటేశ్వర్లు, ఏళ్ల రామారావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణ టిడిపి కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో ఎన్‌టిఅర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ ఎదుట ఎన్‌టిఅర్ఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు నసీరోద్దీన్‌బాబా, మండల కన్వీనర్ చిలకల వెంకన్నయాదవ్, రాష్ట్ర దళిత అధికారప్రతినిధి నూకపంగ కాశయ్య, గంధం శ్రీనివాస్, మచ్చ సైదులు, రావిరాల నాగేందర్, నగేష్, అనంతరాములు, శంకర్‌రావు, పగిడిపాటి రాంరెడ్డి, మహిళా నాయకురాలు వరలక్ష్మి, ఎస్‌టిసెల్ నాయకులు రమేష్‌నాయక్, లింగానాయక్, నవీన్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త

## మాల కులస్థుల అభివృద్ధికి సమిష్టి కృషి

**రామకృష్ణాపూర్, ప్రభాతవార్త**



పట్టణంలోని సివి రామన్ పాఠశాలలో మాల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నూతన కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ జంగం కళ హజరయ్యారు. ఈ సందర్భంగా జంగం కళ, జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు గజ్జెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ మాల కులస్థులను అన్ని రంగాలలో రాణించేలా కృషి చేస్తూ కుల సంఘం బలోపేతానికి అందరు సమిష్టి కృషి చేయాలని మాల సంఘమును బలోపేతం చేయడానికి కృషి చేయడమే కాకుండా మాల కులస్థులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పెరుగుదలకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల నూతన కమిటీ పట్టణ అధ్యక్షులుగా నల్లాల మురళి, ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, కోశాధికారిగా సంకె లక్ష్మణ్ ముఖ్య సలహాదారులుగా బైరమళ్ల మొగిలయ్యను నియమించారు.

## తాండూర్‌లో బిజేపి మండల సమావేశ కార్యక్రమం

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



మంచిర్యాల జిల్లా తాండూర్ మండంలంలో ఆదివారం రోజున తాండూరు మండల బిజేపి కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు రామగౌని మహీధర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరు అయిన బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి ఎంపీటీసీ బొమ్మన హరీష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో నరేంద్ర మోదీ 9సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మే 30 నుండి జూన్ 30 వరకు మహాజన్ సంపర్క్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిల్సిన కార్యక్రమాలపై మండల నాయకులకు దిశ నిర్ధేశం చేయడం జరిగింది. అదే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాల పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందటం పై ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి. జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, అసెంబ్లి కన్వీనర్ రాచర్ల సంతోష్, జిల్లా నాయకులు కేశెట్టి విజయ్ కుమార్, శేషగిరి సుధీర్ గౌడ్, చిరంజీవి తుకారాం, మండల రాజేష్, ఆనంద్, బాలు, మహేష్, సతీష్, తాళ్ళపెల్లి బాస్కర్ గౌడ్, ఆనంద్ మధుకర్, శ్రీను, శ్రావణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

నందమూరి తారక రామారావు 100వ జయంతి సందర్భంగా ఆత్మకూర్ మెయిన్ రోడ్డు మీద ఎన్టీఆర్ విగ్రహానికి ఆదివారం టీడీపీ మండల కమిటీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అద్యక్షులు బొబ్బల పద్మారెడ్డి, మామిడి మోహన్‌రేఎడ్డి, ముదసాని శంకరయ్య, దయానందం దుర్గయ్య, నాతి బిక్షపతి వెంకన్న, సోమచారి, ఎలగందుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో ఇస్లామిక్ సమ్మర్‌క్యాంపు

## -సమ్మర్‌క్యాంపులో పాస్ అయిన విద్యార్థులు బహుమతులు అందజేత

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :





కాగజ్‌నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీ మోయినియా మజీద్ యూత్ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో 20 రోజుల పాటు సమ్మర్‌క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపు ఈనెల 7 నుండి 27వ తేదీ వరకు 20 రోజుల పాటు సమ్మర్‌క్యాంపు నిర్వహించామని ఈ క్యాంపులో ఇస్లామిక్ పుస్తకాలను బోధించి రోజా,నమాజ్ ఎలా చదవాలనే దానిపై విద్యార్థులకు బోధించారు. క్యాంపులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆదివారం క్యాంపు ముగింపు కార్యక్రమంలో భాగంగా మెమోంటోలు, బహుమతులు అందజేశారు. ఇస్లామిక్ పుస్తకాల బోధనతో విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు ఈ క్యాంపు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. క్యాంపు నిర్వహణకు సహకరించిన వారికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఇంతేఖామ్ ఆలం, మౌలానా నవీద్ ఉర్ రహ్మాన్ ఖాద్రి, మౌలానా హసిబ్ రజా అజ్రుల్ ఖాద్రీ, బీఆర్ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఇమామ్ ఉద్దీన్, మహమ్మద్ జాఫర్, అలీమ్ హుస్సేన్, ముబారక్, అబ్దుల్ ఘని, మోయినియా మజీద్ మూత్ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు 50శాతం సబ్సీడి విత్తనాలు అందజేయాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



కౌలు రైతుకలు ప్రభుత్వం 50శాతం సబ్సీడితో విత్తనాలు అందజేయాలని బీసి సంక్షేమ సంఘం నాయకుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది అధిక వర్షాలతో పంట దిగుబడి తక్కువగా ఇచ్చిందన్నారు. అదే విధంగా పత్తి ధర తక్కువగా ఉండటంతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని కౌలు రైతులకి 50 శాతం సబ్సీడితో నాణ్యమైన విత్తనాలు అందజేసి ఆదుకోవాలని అన్నారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న కౌలు రైతులని గుర్తించి రైతుబంధు వర్తింప చేయాలన్నారు. జిల్లాలో అమాయక రైతులకు మోసం చేస్తూ నకిలీ విత్తనాలలు అంటగడుతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలపై పూర్తి స్థాయిలో నిరోధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గడ్డల ప్రణయ్, సైదం నాగరాజు, గడ్డల కరణ్, రాజేష్, ఆడివపు తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బగూడ సందర్శించిన ప్రొఫేసర్ బృందం సభ్యులు

జైనూర్, ప్రభాతవార్త :





ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు గిరిజన ప్రాంతంలోని గల ప్రధాన మంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన గ్రామాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి స్కాలర్స్, ప్రొఫెసర్, స్కాలర్స్ పర్యటిస్తున్నారు. ఆదివారం మండలంలోఇన దుబ్బగూడ గ్రామ పంచాయతీని సందర్శించారు. గ్రామ పంచాయతీలో చేపట్టిన పనులను నర్సరీలను పరిశీలించారు. ముందుగా గ్రామ పంచాయతీలో పనుల వివరాలను సర్పంచ్ మడావి భీంరావుతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బగూడ సర్పంచ్ మడావి భీంరావు, ఐటిడిఏ ఏఈ ఇందన్ సింగ్, ఐటిడిఏ ప్రవీణ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు ఘన సన్మానం

మిర్యాలగూడ క్రైం, మే 28 ప్రభాతవార్త



హజ్ 2023 పవిత్ర మక్కాకు వెళ్లే యాత్రికులకు మిర్యాలగూడ పట్టణంలోని మస్జిద్ ఏ సరాయే మీరాలంలో ఆదివారం టియుడబ్ల్యూజే జిల్లా ప్రధానకార్యదర్శి, మస్జీద్‌కమిటి సభ్యులు మహమ్మద్ అస్లాం అధ్వర్యంలో అదివారం ఘనంగా సన్మానించారు. హజ్‌కు వెళ్తున్న యాత్రికులు మొహమ్మద్ బేగ్, ఇక్బాల్‌హుస్సేన్, అబ్దుల్‌ఖాదర్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తొలుత మస్జీద్ ఇమాంకరీముల్లా ఖురఅన్ పఠనం, సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదొద్దీన్, ఎఐఎఫ్బి రాష్ట్ర కమిటి సభ్యులు హంజాఖాద్రీల నాతేకలామ్‌తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాత్రికులు సహనంతో ప్రక్రియ పూర్తి చేయాలని మస్జీథ్ ఏ సరాయేమీరాలం కమిటి అధ్యక్షులు మహిమూద్‌అలీ అన్నారు. మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అహ్మద్‌చావుస్ యాత్ర విజయవంతం కావాలని దుఅ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్బి జిల్లా అధ్యక్షులు సమీఖాద్రి, మస్జీద్ ఇమామ్‌లు అక్బర్, హౌజింగ్‌బోర్డు మస్జీద్ కమిటి అధ్యక్షులు ఇక్బాల్‌షరీఫ్, టిడబ్లుజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, జర్నలిస్ట్ నాజీమోద్దీన్, ఉర్దూ జరల్నిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాసరుద్దీన్, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి గయాస్, జమాతేస్లామి, బాధ్యులు యూసుఫ్ జిలాని, అబ్దుల్ ఖాదర్, వాజిద్, జానీ, నజీర్, అయాజ్‌సాధి, నాహిద్, ముజీబ్, అరీఫ్అలీ, టీచర్లు హఫీజ్, మక్బూల్, రిజ్వాన్, కానిస్టేబుల్ యూనస్, అసిఫ్‌అలీ, కరీం, అబ్బాస్, ఖాజా, జైద్ పాల్గొన్నారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# దళిత బంధుతో అభివృద్ధి చెందాలి

సిర్పూర్ (టి), ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండలంలోని లోనవెల్లి గ్రామంలో పుల్‌జాలే మారయ్యకు చెందిన దళిత బంధు యూనిట్‌ను ఆదివారం రోజున జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు ద్వారా వెనుకబడిన దళిత కుటుంబల్లో ఎంతో మార్పు చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ కిసర్ హుస్సేన్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతి, బ్రహ్మయ్య, ఉమాజి, దోనిరావి, తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

# వెంట వెంటనే ధాన్యం దించుకోండి,ఇబ్బంది కల్గించొద్దు

## -ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, మే 28, ప్రభాతవార్త



కొనుగోలు కేంద్రాలనుండి తీసుకొచ్చిన ధాన్యం భస్తాలను వెంటవెంటనే దించు కున్నట్లైయితే లారీల తరలింపుకు సులభం అవుతుందని, రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శంకరనాయక్ హామానీలకు సూచించారు. ఆదివారం మండలంలోని రామన్నగూడెం వద్ద ఇటీవల నిర్మించిన గోదాంకు ధాన్యం భస్తాలను తరలిస్తున్న క్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, నెల్లికుదురు పిఎసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డితో కలిసి పరిశీలించి హామానీలకు పలుసూచనలు, సలహాలు అందచేశారు.

# ఘనంగా గంగమ్మ పండుగ

నెల్లికుదురు, మే 28, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పెద్దచెర్వు కట్టపై మొండి చింతవద్ద ఉన్న గంగమ్మ గుడిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో అద్యక్షులు కావటి యాకన్న,పెద్దమనిషి మంచాల వెంకన్న నేతృత్వంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గంగమ్మ పండుగను పురష్కరించుకుని వేకువ ఝామున గంగమ్మ గుడిని పూదించి,ఆపై గంగమ్మకు యాదవ భక్తులు డప్పుచప్పుల్లు నృత్యాలతో భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకునుటకు అధికసంఖ్యాలో పాల్గొని, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ పండుగను పురష్కరించుకుని మండల కేంద్రంలోని వాడల్లో ఓం శక్తి అమ్మవారి భక్తుల విన్యాసాలు,పాటలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# కవి సమ్మేళనంలో రాజిరెడ్డి దంపతులకు సన్మానం

ఇనుగుర్తి, మే 28, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన శీలం రాజిరెడ్డి దంపతులకు షిర్డీసాయి ఆధ్యాత్మిక సేవాసమితీ ఆధ్వర్యంలో శ్రీషిరిడి సాయి నారాయణ బాబా ఆశ్రయం సాయిబాబా సన్నిదిలో శనివారం రాజిరెడ్డి దంపతులకు సన్మానంను సాహిత్య కవి సమ్మేళన నిర్వా హాకులు నిర్వహించారు. నిర్వాహా కులు ఇచ్చిన అంశం దైవభక్తి..దేశభక్తి సమ్మిళితం చేసి ఊహించని రీతిలో అందరికన్న బిన్నంగా కవిత రాసి కవితాగానం చేసినందుకుగాను ఈ అరుదైన అవకాశం దక్కింది.

# విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి

-అప్రమత్తతే మేలు

-కొనుగోలు రసీదులు తప్పనిసరి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



వానకాలం సాగుకు సిద్ధమవుతున్న రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించకపోతే మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉంది. విత్తనాలు కొనేటప్పుడు రైతులు అప్రమత్తంగా ఉండాలి. నకిలీ, నాణ్యత లేని విత్తనాలను అంటగట్టే పనిలో కొందరు వ్యాపారులుంటారు. విత్తనాల స్థితిగతులను గమనించక పోవడం వల్లే రైతులు నష్టాలబారిన పడుతున్నారు.

## తక్కువ ధరను చూసి మోసపోవద్దు

వానకాలం పంట సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. తలమడుగు మండలంలో రైతులు పత్తి, కూరగాయాలు పంటలు అధికంగా పండిస్తారు. రైతులు ఫర్టిలైజర్ దుకాణాల్లో విత్తనాలు కొంటుంటారు. ఇదే అదనుగా భావిస్తున్న కొంత మంది వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టేందుకు ప్రయత్నిస్తారు. తక్కువ ధరకు ఇస్తుండడంతో నాణ్యత లేని విత్తనాలైనా సరే రైతులు కొనుగోలు చేస్తుంటారు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే నకిలీ విత్తనాల బారిన పడకుండా లాభాల సాగు చేయవచ్చు.

## తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ప్రభుత్వం సర్టిఫై చేసిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి. విత్తనాలు కొనుగోలు చేసిన అనంతరం దుకాణదారుడి నుంచి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలి. విత్తనాలు ఏ సంస్థకు చెందినవో ప్యాకెట్‌పై ఉన్న లేబుల్, క్యూఆర్ కోడ్, లాట్ నంబర్‌ను రసీదుపై నమోదు చేసుకోవాలి. ముందస్తుగా విత్తనాలు మొలకెత్తే శాతాన్ని ఇంటి వద్ద పరిశీలించిన ఆ తర్వాతే పొలంలో విత్తుకోవాలి. విత్తిన తర్వాత కూడ విత్తన ప్యాకెట్లను రసీదులను భద్రపర్చుకోవాలి.

## నకిలీ విత్తనాలు అరికట్టేందుకు చర్యలు

నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నది. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలని వ్యవసాయాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ, పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు.

# కార్మిక వర్గానికి తీరని అన్యాయం తలపెట్టిన జాతీయ సంఘాలు

- జాతీయ సంఘాలవి ఓటు బ్యాంక్ రాజకీయాలు

- టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాజీలేని పోరాటాలకు సిద్ధంగా ఉన్న యావత్ దేశ బొగ్గు గని కాఇర్మక వర్గానికి జాతీయ సంఘాలు అటు ప్రభుత్వంతో, ఇటు కోల్ ఇండియా యాజమాన్యంతో చేతులు కలిపి తీరని అన్యాయాన్ని తలపెట్టాయని ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ అన్నారు. గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా ఎఐటియుసి, సిఐటియు, బిఎంఎస్, ఐఎన్‌టియుసి నాయకులు సింగరేణిలో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గత అనేక వేజ్‌బోర్డుల సందర్భంగా వేతనాల పెరుగుదల సమర శీల పోరాటాలు చేసిన ఘనత ఇక్కడి కార్మిక వర్గానికి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఏ తరహా పోరాటాలకైనా సిద్ధంగా ఉన్న కార్మిక వర్గం చైతన్యంపై నీళ్లు చల్లి, లొంగు బాటు ఒప్పందాలు చేసుకోవచ్చిందని ఆయన జాతీయ కార్మిక సంఘాల నేతలను ఉద్దేశించి అన్నారు. వారు చేసిన ద్రోహం కార్మిక వర్గం గ్రహించకుండా ఉండేం దుకు ఇది చారిత్రాత్మకమైన ఒప్పందమని, గనులలో సంబురాలు, గేట్ మీటింగ్‌లు నిర్వహించడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. వేతన ఒప్పందం పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగలేదని అంటున్న సంఘాలను టార్గెట్ చేస్తూ కొందరు జాతీయ సంఘాల నేతలు అహంకార పూరిత ప్రకటనలు గుప్పించడం సరికాదని అన్నారు. మోసపూరితమైన జాతీయ కారి మక సంఘాలు గనులపైకి వస్తే వారిని నిలదీయాలని కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. అంతకు ముందు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశంలో 11వ వేజ్‌బోర్డు, సంఘటిత నిర్మాణాల ఏజెండాలపై చర్చించి తీర్మాణాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ.నరేష్‌తోపాటు రాష్ట్ర కమిటీ నాయకులు ఎస్.మల్లేష్, సంతోష్, ఎం.కొమురయ్య, ఎన్‌సి బాబు, ఎండి.యూసుఫ్, మొండన్న, ఎ.చంద్రయ్య తదితరులున్నారు.

# దుక్కులు దున్నుడు మొదలైనా.. కొనుగోలు కేంద్రాల్లో రైతుల పడిగాపులు

- వరి నాట్లకు సిద్ధమయ్యే వేళ.. పెట్టుబడి కోసం రైతులకు తప్పని అప్పుల తిప్పలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



రోహిణీ కార్తె మొదలై రైతులు దుక్కులు దున్నుకుంటున్న సమయంలో ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వడ్ల రాశుల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం తరలించడానికి లారీల కొరత ఒక వైపు, మరో వైపు హామాలీల కొరత, రైస్ మిల్లర్ల ధాన్యం కోతల పేరుతో త్వరగా అన్‌లోడ్ చేసుకోక పోవడం లాంటి సమస్యలన్ని వెరసి రైతులు వరి నాట్లకు సిద్ధం చేసుకునే సమయం ఆసన్నమై పెట్టుబడులు అవసరం పడే పరిస్థితిలో ధాన్యం అమ్ముడు పోక పెట్టుబడి అప్పుకోసం చేతులు చాస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు పడిగాపులు కాస్తూ ఎదురు చూపులు చూస్తున్నారు. అధికారులు స్పందించి త్వరత్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించి, రైతులకు సాంత్వన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదిలా ఉండగా, వరి సాగు పెరిగి అధిక దిగుబడి పెరగడంతోనే ఈ సమస్య ఉత్పన్నమైందని, కొన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ముగిశాయని, వారం, పది రోజుల్లోపు దాదాపు అన్ని కొనుగోలు సెంటర్లలో కొనుగోళ్ల ముగుస్తాయని ప్రజాప్రతినిధులు తెలుపుతుండగా, అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి త్వరగా ధాన్యం కొనుగోలు ముగిసేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# రేణుక ఎల్లమ్మ దేవాలయానికి నగదు అందజేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ దేవాలయానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్ ఐదు వేల పదహారు రూపాయలు గుడి నిర్మానానికి తనవంతు సహాయంగా తొగర్రాయి గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం అనిల్ గౌడ్, కోల విజయ్ గౌడ్, ఊటుకూరి శ్రీనివాస్ గౌడ్ ద్వారా దేవాలయ కమిటీకి అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన చిలుక సతీష్‌కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, గౌడ సోదరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు, పద్మ నేత్రం పత్రిక సంపాదకులు ఎలిగేటి శంకర్ పద్మశాలి గత బుధవారం అనారోగ్యంతో తన కూతురి పెండ్లి రోజున మరణించాడు. శంకర్ ఆరోగ్యం మెరుగుపడటానికి వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో లక్షలు వెచ్చించి వైద్యం అందించిన శంకర్ ప్రాణాలను వారు కాపాడుకోలేకపోయారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న యైటింక్లయిన్‌కాలనీకి చెందిన అభయ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, పద్మశాలి నాయకులు వెల్లి కవిత అనంత రాములు దంపతులు ఆదివారం శంకర్ స్వగృహాన్ని సందర్శించి, ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, పద్మశాలి వార్త పత్రిక ఎడిటర్ మాటేటి శ్రీనివాస్, శంకర్ కుటుంబ సభ్యులు సతీమణి వాణి, కూతురు, అల్లుడు ప్రత్యూష సంతోష్, కుమారుడు ప్రణయ్, అన్నదమ్ములు ఎలిగేటి జనార్దన్, మల్లేశం, ఆనందం, శ్రీనివాస్ తదితరులున్నారు.

# బదిలీపై వెళ్తున్న హెచ్‌ఓడికి ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 1 ప్రాజెక్ట్‌లో గల ఇఅండ్‌ఎం సెక్షన్‌లో హెచ్‌ఓడిగా విధులు నిర్వహిస్తున్న మాధవ నాయక్ మణుగూర్ ఏరియాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆర్జీ 2 ఏరియా ఎసీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆఫీస్‌లో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికను అందజేశారు. సంఘం ఆర్జీ 2 ఉపాధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు ఇరుగురాల శ్రీనివాస్, క ఓశాధికారి ఈదునూరి మహేందర్, సలహాదారులు జాడి వెంకన్న, సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ ఫిట్ సెక్రటరీ అరుకాల శ్రీనివాస్, వెంకన్న, లక్ష్మణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల పార్టీ కాంగ్రెస్‌కు ప్రజలు అండగా నిలవాలి

**- తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీని, కాంగ్రెస్ ప్రజలు మరువవద్దు**

**- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ నేతలు ఆదివారం ర్యాలీ తీసి నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ మేరకు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, యువకులు, రైతులు, మహిళలు చేరగా కేకే మహేందర్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నీళ్లు, నియామకాలు నిధులు అనే నినాదాన్ని కల్వకుంట్ల కుటుంబం తమ సొంత ప్రయోజనాలకు వాడుకుంటుందని ఆరోపించారు. లక్షల కోట్ల ప్రజా సొమ్మును దోచుకొని, రాష్ట్ర ప్రజలను అప్పులు చేసిన ఘనత కేసిఆర్‌ది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, సోనియా గాంధీకి ప్రజలు అండగా నిలవాలని అన్నారు. రాష్ట్రం వస్తే బతుకులు మారుతాయని ఆశపడ్డ ప్రజల ఆశలు అడియాశలయ్యాయని అన్నారు. రైతులు బాధపడుతుంటే ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. నేరెళ్ళ ఘటన మరువక ముందే అక్రమ ఇసుక రవాణా వల్ల మళ్లీ దేశాయిపల్లి యువకుడు మృతిచెందాడని అన్నారు. ఇక్కడి సహజ సంపదను దోచుకెళ్లి కోట్లు గడిస్తున్నది మంత్రి కేటిఆర్ కాదా అని ప్రశ్నించారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన అన్నదాతలకు రూ.10 వేల నష్టపరిహారం ఇస్తామన్న కేసీఆర్ హామీ ఎటుపాయే అని గుర్తు చేశారు. కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీలు ఇవ్వని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల సంగతి జాడే మరిచారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమం పల్లెల్లో ఇప్పటికీ కనిపిస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు ప్రతి కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం ప్రవీణ్, గుగ్గిళ్ల శ్రీకాంత్, మునిగల రాజు, చోటు, గట్టు లింగారెడ్డి, ఎల్లారెడ్డి, దేవయ్య, రవి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**- లారీల ద్వారా ధాన్యాన్ని తరలించేందుకు కష్టపడుతున్న వైనం**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



లారీల కొరతతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పెద్ద మొత్తంలో నిల్వ ఉంది. వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా ధాన్యాన్ని తరలించేందుకు తంగళపల్లి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్లపైకి వచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను, వ్యాన్లను పంపుతూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు. లారీల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అన్నదాతల కోసం వచ్చిపోయే లారీలను ఆపుతూ డ్రైవర్లను బ్రతిమిలాడుతూ లారీలను కొనుగోలు సెంటర్లకు పంపుతూ తూకం వేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లుకు తరలిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, పోలీసుల సహకారంతో కొంతవరకు కొనుగోలు సెంటర్లకు వాహనాలు తరలు తున్నాయి. దీంతో కొంతవరకు రైతులకు బాధలు తప్పుతున్నాయి. కొనుగోలు సెంటర్లు ప్రారంభమైన మొదట్లోనే ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు సరైన ప్రణాళికలు తీసుకుంటే ఇప్పుడు ఇంత ఇబ్బంది ఉండేది కాదని రైతులు వాపోతున్నారు. రైతుల కోసం సహకారం అందించడానికి రోడ్లపైకి వచ్చి అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రజలు అభినందిస్తున్నారు.

# జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్

**- మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు**

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



నట సార్వభౌమ, పద్మ శ్రీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జనం గుండెల్లో చెరగని ముద్ర మహానీయుడని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ఆదివారం అయ్యప్ప దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటు సినీ రంగంలో నట సార్వభౌమునిగా, ఇటు రాజకీయంలోనూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పని చేసిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడని అన్నారు. ఎన్టీఆర్ సేవలు ఇప్పటికీ ప్రజలు నెమరు వేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, సి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది ఉప్పు రాజ్‌కుమార్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మస్రత్, ఎన్టీఆర్ అభిమానులు తదితరులున్నారు.

# ముస్తాబాద్ బంద్‌కు పిలుపు

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*



మండల కేంద్రంలోని శివకేశవ ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో నిర్మాణం జరుగుతున్న ఇళ్లు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుందని ఆరోపిస్తూ కొద్ది రోజులుగా పట్టణంలో ఆందోళనలు జరుగుతున్న విషయం పాఠకులకు తెలిసిందే. అయితే గతంలో అదే దారిలో ఇంటి నిర్మాణం చేసిన వారికి పదహారు ఫీట్లకు అనుమతులు ఇచ్చిన వారే ఇప్పుడు ఐదు ఫీట్లు సెట్ బ్యాక్ చేసి నిర్మాణం జరుపుతున్నాం అనడం హాస్యాస్పదంగా ఉందని స్థానికులు అన్నారు. గ్రామ చావడి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాన్ని ఆపి, తొలగించాలని అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసి అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళనలు చేసినా పనులు నిలిపివేయాలని నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు తప్ప తదుపరి చర్యలు చేపట్టనందున అధికారుల తీరును నిరసిస్తూ వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ముస్తాబాద్ పట్టణ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పనంచ్ ఒరుగంటి తిరుపతి, ఎంపిటిసి చర్లపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గజ్జెల రాజు, మాజీ వార్డు సభ్యులు దీటి నర్సింలు, ఆరుట్ల మహేష్ రెడ్డి, జిల్లెల్ల ఉపేందర్, ఒరుగంటి సత్యంతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ప్రారంభం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ఎన్టీఅర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అదివారం పాతబస్టాండ్‌లో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్‌గౌడ్ జెండాను అవివిష్కరించారు కేక్ కట్ చేసి ఉత్సవాలను ప్రారంభించారు . ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సిని పరిశ్రమలో రాజకీయంలో ప్రజలందరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోయినటువంటి మహనీయుడు అని అన్నారు. తెలుగు ప్రజల గొప్పతనాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసిన మహానీయులు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ జన్మనిచ్చిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి, బాష్మియా, ఎండి ఆయూబ్ ఖాన్ అడెపు లక్ష్మినారయణ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వివాహ కుటుంబానికి చేయుతనిచ్చిన కౌన్సిలర్

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



పట్టణంలోని 36వార్డు సుందరయ్యనగర్ చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సరోజన కౌర్ కూతురు వివాహనికి వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు అదివారం 50కిలలో బియ్యం అందజేశారు. అనంతరం వదువు వరులను అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వేంకటేశం, కొక్కుల నర్సయ్య, మల్లేశం, అంబాదాస్, నంగునూరి శ్రీనివాస్, మల్లేశం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# శివనగర్ శివాలయంలో ప్రధాని మోడి కి ప్రత్యేక పూజలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



సిరిసిల్ల పట్టణంలోని బిజేపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అధ్వర్యంలో ప్రధాన మంత్రి మోడి క్షేమం కొసం శివనగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదివారం పార్లమెంట్ భవనం సెంట్రల్ విస్టా ప్రారంభోత్సవం సందర్బంగా జాతీయతకు సంస్కృతిక సాంప్రదాయలను ప్రతిబింబిచే కార్యక్రమానికి మద్దతుగా మెడి అయువు అరోగ్యాలతో వుండాలని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భవంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ ఉన్నత స్థాయిలో ఉంచడానికి నరేంద్ర మోడి శక్తినివ్వాలని రాజరాజేశ్వర స్వామిని వేడుకోవడం జరిగిందన్నారు. అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమోంట్ జూయింట్ కన్వీనర్ అడేపు రవీందర్, పట్టన ప్రధాన కార్యదర్శి కైలాస్ శ్రీహరి, రాజు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

*తుంగతుర్తి 28 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడేపల్లి వేణు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కాశీతండా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై కళా బృందంచే ఆటపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కంటి వెలుగు, హరితహారం, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**





**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు డి.మధుసూదన్ నాయక్, బి.రాహుల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామల దేవి, ఎ.సి.పి తిరుపతి రెడ్డితో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం, దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం 10వ సంవత్సరంలో అడుగు పెడుతున్న తరుణంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించి విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, జూన్ 2నుండి 22వ తేదీ వరకు 20 రోజుల పాటు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు ప్రభుత్వం 2కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 3వ తేదీన తెలంగాణ రైతు దినోత్సవంలో భాగంగా రైతు వేదికలను మామిడి తోరణాలు, పువ్వులు, విద్యుత్ దీపాలతో అలంకరించి వ్యవసాయ రంగంలో జరిగిన సంపూర్ణ ప్రగతి తెలిసే విధంగా ఫ్లెక్సలు ఏర్పాటు చేసి రైతుకు కలిగిన లబ్దిని వివరించాలని, రైతు బంధు నాయకులు, సర్పంచులు ఎం.టి.సి.లు., జెడ్.పి.టి.సి.లు మండలాధ్యక్షులు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్లు, వ్యవసాయ, ఉద్యానవన, మండల స్థాయిలో ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొనాలని తెలిపారు. 4వ తేదీన సురక్షా దినోత్సవం సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేస్తున్న కృషి, స్నేహపూర్వక విధానం, సమర్థవంతమైన సేవలు, పోలీసు శాఖలో జరిగిన సంస్కరణలు, సాధించిన ఘనత,విజయాలను సభల ద్వారా, కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని, పెట్రోలింగ్ కార్లు, బ్లూకోట్స్, ఫైర్ వెహికల్స్‌లతో ర్యాలీ, సాయంత్రం ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బందితో సభ నిర్వహించాలని తెలిపారు. 5వ తేదీన తెలంగాణ విద్యుత్ విజయోత్సవంలో భాగంగా విద్యుత్ రంగంలో సాధించిన గుణాత్మక మార్పులపై ప్రతి గ్రామంలో ఫ్లెక్సిలు ఏర్పాటు చేయాలని, సాధించిన విజయాలతో బుక్లెట్ తయారు చేసి పంపిణీ చేయాలని తెలంగాణ వచ్చిన తరువాత విద్యుత్ వ్యవస్థ బలోపేతం, సింగరేణి కార్మికులతో సమావేశాలు జరిపి బోనస్, కారుణ్య నియామకాలు, సంక్షేమ కార్యక్రమాలపై వివరించాలని, కార్మికులతో సామూహిక భోజనాలు చేయాలని తెలిపారు. జూన్ 6వ తేదీన తెలంగాణ పారిశ్రమ ప్రగతి ఉత్సవంలో భాగంగా పారిశ్రామిక వాడలు, ఐ.టి కారిడార్లలో సభలు నిర్వహించి పారిశ్రామిక రంగంలో జరిటిన విప్లవాత్మక మార్పులు సాధించిన ప్రగతి, టి.ఎస్.ఐ.పాస్ ద్వారా పరిశ్రమలు స్థాపన, అనుమతుల మంజూరు అంశాలను వివరాంచాలని, నాయకులు, ప్రజలు కలిసి చెరువు కట్ట మీద సహపంక్తి భోజనాలు చేయాలని తెలిపారు. 7వ తేదీన సాగునీటి దినోత్సవంలో భాగంగా సాగునీటి రంగంలో సాధించిన అద్భుతమైన ప్రగతిని వివరిస్తూ నియోజకవర్గంలో వేయి మందితో సభలు నిర్వహించాలని, బహుళార్ధక సాధన ప్రాజెక్టులు, సాగునీటి సరఫరా అంశాలపై వివరించాలని, రైతులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొనాలని తెలిపారు. 8వ తేదీన ఊరూరా చెరువుల పండగలో భాగంగా గ్రామపంచాయతీలు, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో పెద్ద చెరువు వద్దకు డప్పులు, బోనాలు, బతుకమ్మలు, మత్స్యకారుల వలలతో ఊరేగింపుగా వెళ్ళి సాయంత్రం 5గం॥లకు చెరువుల పండుగ నిర్వహించాలని, చెరువు గట్టుపై ముగ్గులు, తోరణాలతో అందంగా అలంకరించాలని, ఇరిగేషన్‌లో వచ్చిన ప్రగతి, పెరిగిన పంటల ఉత్పత్తి వివరాలు, మత్స్యసంపద, భూగర్భ జలాల పెరుగుదల వివరాలను తెలియజేస్తూ ఫ్లెక్సిలు ఏర్పాటు చేయాలని, నాయకులు, ప్రజలు కలిసి చెరువు కట్ట మీద సహపంక్తి భోజనాలు చేఆయలని తెలిపారు. 9వ తేదీన తెలంగాణ సంక్షేమ సంబురాలలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వం అందించిన ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ లబ్దిదారులతో 1వేయి మందికి తగ్గకుండా పాల్గొనేలా సభ నిర్వహించాలని, కేటయించిన నిధులు, ఫలితాల గురించి వివరించాలని, నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున గొల్లకుర్మలకు గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేందకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తేదీన తెలంగాణ సుపరిపాలన దినోత్సవంలో భాగంగా జిల్లా కేంద్రాలలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ వ్యవస్థలను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా కలిగిన మేలును ప్రస్తావించాలని, నూతనంగా ఏరానపటు చేసిన గ్రామపంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలు, రెవెన్యూ డివిజన్లతో కరపత్రం తయారు చేసి పంపిణీ చేయాలని, వివిధ శాఖల పున:వ్యవస్తీకరణ ద్వారా అందుతున్న మెరుగైన సేవలపై వివరించాలని తెలిపారు. 11న తెలంగాణ సాహిత్య దినోత్సవంలో భాగంగా తెలంగాణ కవులు, సాహిత్యాభిమానులు, ప్రజాప్రతినిధులతో కవి సమ్మేళనం ఏర్పాటు చేసి తెలంగాణ అస్తిత్వం, సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా కవితా కార్యక్రమం నిర్వహించాలని, ఈ కవితలతో కవితా సంకలనం ప్రచురించాలని తెలిపారు. 12న తెలంగాణ రన్‌లో భాగంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో యువకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులతో ఉదయం 6గం॥లకు పోలీసు శాఖ నేతృత్వంలో, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ భాగస్వామ్యంతో తెలంగాణ రన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రత్యేకంగా బెలూన్స్ ఎగురవేయాలని తెలిపారు. 13న తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవంలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో ఆంగన్వాడి టీచర్లు, సెర్ఫ్ సిబ్బంది, మహిళా సర్పంచులు, చైర్‌పర్సన్లు, ఇతరులు వేయికి తగ్గకుండా మహిళా సదస్సు నిర్వహించాలని, మహిళా సంక్షేమ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై వివరించాలని, బీడి కార్మికులు, ఒంటరి మహిళలకు ఫించన్లు,కళ్యాణలక్ష్మీ, ఆరోగ్యలక్ష్మీ, కేసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, ఆరోగ్య మహిళ, పోలీసు శాఖలో 33శాతం రిజర్వేషన్ తదితర అంశాలన్నింటిని ఘనంగా పేర్కొనాలని, ఉత్తమ మహిళా ఉద్యోగులకు సన్మానం చేయాలని తెలిపారు. 14 తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో కేసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, సి.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులు, వైద్య-ఆరోగ్య సిబ్బంది, నూతన మెడికల్, నర్సింగ్, పారామెడికల్ కళాశాలల విద్యార్థులను ఆహ్వానించి సభ నిర్వహించానలి, వైద్య-ఆరోగ్య రంగంలో సాధించిన ప్రగతి వివరించాలని, వైద్య కళాశాలలు, బస్తీదవాఖానాలు, పల్లె దవాఖానాలు, కంటి వెలుగు, మాతాశిశు కేంద్రాలు తదితరాలపై పూర్తిగా వివరించాలని, ఉత్తమ సేవలు అందించిన ఆశావర్కర్, ఎ.ఎన్.ఎమ్.స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నిషియన్, వైద్యులను సన్మానించి అవార్డులలు అందించాలని తెలిపారు. 15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ ముందు జాతీయ జెండా ఎగురవేయాలని, పల్లెప్రగతి ద్వారా వచ్చి నిధులు, సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ధి, గ్రామాలలో కల్పించిన మౌళిక వసతుల వివరాలు, పారిశుద్ధ్యం, పచ్చదనం జాతీయ స్థాయిలో సాధించిన అవార్డుల గురించి తెలియజేయాలని గ్రామంలో జరిగిన అభివృద్దిని వివరిస్తూ ఫ్లెక్సిలు ఏఆర్పటు చేకయాలని, బ్రౌచర్లు రూపొందించి పంపిణీ చేయాలని, గ్రామీణ జీవన ప్రమాణాలు పెరిగిన తీరును వివరించాలని, ఉత్తమ గ్రామపంచాయతీల సర్పంచులు, ఉత్తమ మండలాల ఎం.పి.పిలను సన్మానించాలని తెలిపారు. 16న తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవంలో భాగంగా ప్రతి మున్సిపాలిటీ ముందు జాతీయ జెండా ఎగురువేయాలని, పట్టణ ప్రగతి, వివిధ సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ధి, పట్టణంలో కల్పించిన మౌళిక వసతులు, మెరుగుపడిన తీరును వివరించాలని, సమీకృత మార్కెట్లు, వైకుంఠధామాల నిర్మాణం, డంపింగ్ యార్డులు, అర్బన్‌ఫారెస్ట్, పార్కుల నిర్మాణం 10శాతంత గ్రీన్ బడ్జెట్ కేటాయింపు, పట్టణ ప్రాంతాలలో జరిగిన అభివృద్ధిపై ఫ్లెక్సిలు ఏర్పాటు చేయాలని, బ్రౌచర్లు తయారు చేసి పంపిణీ చేయాలని తెలిపారు. టి.ఎస్.బి., పాస్, జివో 58, 59ల ద్వారా ప్రజలకు కలిగిన లబ్దిని వివరించాలని, ఉత్తమ మున్సిపాలిటీల వార్డు కౌన్సిలర్లు, చైర్మన్లు, ఉద్యోగులను సన్మానించాలని తెలిపారు. 17న తెలంగాణ గిరిజనోత్సవంలో భాగంగా గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి గిరిజన గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి వివరించాలని, తండాలకు, ంగూడాలకు గ్రామపంచాయతీ హోదా కల్పించడం, విద్య, ఉద్యోగాలలో ఎస్.టిలకు రిజర్వేషన్ 10 శాతం పెంపు, సమ్మక్క-సారక్క జాతర నిర్వహణ తీరు, వివిధ జాతరలకు ప్రభుత్వం మంజూరు చేస్తూ నిధులు, తీసుకునే చర్యలను వివరించాలని తెలిపారు. 18న తెలంగాణ మంచినీళ్ళ పండగలో భాగంగా ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, పాత్రికేయులు, వివిధ వర్గాల ప్రజలతో మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల సందర్శన కార్యక్రమం నిర్వహించి నీటి శుభ్రత, ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా తీరును వివరించాలని, గ్రామ స్థాయిలో మహిళలతో సభ నిర్వహించి మిషన్ భగీరథ అమలుకు ముందు పరిస్థితి, ప్రస్తుతం నల్లాల అందుతున్న స్వచ్ఛమైన సురక్షితమైన నీటి సరఫరా తీరును వివరించానలి తెలిపారు. 19న తెలంగాణ హరితోత్సవంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమం అటవీ శాఖ ఆధ్వర్యంలో పచ్చదనాన్ని పెంచడానికి జరిగిన కృషి అడవుల పున:రుద్దరణ కొరకు చేపట్టిన చర్యలు ఫలితాల గురించి వివరించాలని, ప్రతి గ్రామంలో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. 20న తెలంగాణ విద్యాదినోత్సవంలో భాగంగా మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా అన్ని పనులు పూర్తి చేసుకున్న పాఠశాలలు ప్రారంభోత్సవం నిర్వహించాలని, పిల్లలకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలను మామిడి తోరణాలతో, పూలతో అందంగా అలంకరించాలని, విద్యారంగంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు-మన బడి, వేయి గురుకులాల స్థాపన, విశ్వ విద్యాలయాలు, వైద్య, నర్సింగ్, పారామెడికల్, జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటును వివరించాలని తెలిపారు. 21న తెలంగాణ ఆధానయత్మిక దినోత్సవంలో భాగంగా దేవాలయాలు, మసీదులు, చర్చ్‌లు, ఇతర ప్రార్థనా మందిరాలను అలంకరంచాలని, వేద పారాయకణం, ప్రత్యేక ప్రార్థనలు, ప్రముఖ క్షేత్రాల్లో భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, పురణా ప్రవచనాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించాలని, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని తెలిపారు. 22న అమరుల సంస్మరణలో భాగంగా గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో ఉదయం 11గం॥లకు అందరు సమావేశమై అమరులకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించాలని, అమరుల సంస్మరణ తీర్మానం చేయాలని, మంత్రులు, శాసనసభ్యులు తమ పరిధిలో ఉదయం అమరవీరుల స్థూపాల వద్ద శ్రద్దాంజలి ఘటించాలని, కళాకారులతో ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అందజేత

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం పోలీస్‌స్టేషన్ పరిధిలోని విలేజ్ నెం. 7కు చెందిన జయ్‌దేవ్ చంద్రదాస్ తన వీవో మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో ఈస్‌గాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించి ఈస్‌గాం ఎస్ఐ జగదీష్ హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్ సయ్యద్ నయీమ్‌లకు మొబైల్ కనిపెట్టాలని తెలుపగా సీవీఐఆర్ పోర్టల్‌లో వివరాలను అప్‌లోడ్ చేసి మొబైల్‌ను కలిపెట్టారు. ఆదివారం జయ్‌దేవ్ చంద్రదాస్‌కు స్తానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మొబైల్‌ను అందజేశారు. ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీవీఐఆర్ ద్వారా మొబైల్‌ను కనిపెట్టడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.



## జైనూర్‌లో విఠలేశ్వర్ ఆలయ మహోత్సవం

**జైనూర్, ప్రభాతవార్త :**

జైనూర్ మండల కేంద్ధంలో విఠలేశ్వరుని ఆలయంలో ఆది వారం ఆలయ 15వ వార్షిక వమోత్సవం వేడకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణం జరిగే 15 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు కార్యక్రమాలు నిర్వ హించారు. గత 15 సంవత్స రాలుగా ఆలయంలో ప్రతీ ఏడాది సప్తహాం కార్యక్రమాలు నిర్వహి స్తుండగా మే 28న ఆలయ మహోత్సవం నిర్వహించడం ఆనవాయితి.

